**కథ**

# వనిత

◆ పి.సులోచన సింహాద్రి ◆

## రాత్రి... పది గంటలు.... అంతా నిశ్శబ్దం...

శారద వరండాలో వాలుకుర్చీలో కూర్చొని ఆలోచిస్తోంది. చలని వెన్నెలో తెలని జరీ చీరెలో ఆమె అందం ద్విగుణీకృతమవుతోంది. ఆలోచనల ఆరాటంతో ఆవేశపడుతున్నది.

'ఇంకా శేఖర్ రాలేదేమిటి?'

ఏమిటో ఈ మధ్య ఇంటికి రావడం ఆలస్యం చేస్తున్నాడు. నేనేమి తప్పుచేశాను?

ఇష్టపడే పెళ్ళిచేసుకున్నాడు కదా! అతని మనసు అర్థం కావడం లేదు. తన సిద్ధాంతాలే తనకు. పట్టుదల మనిషి. నా సంగతి, ఆలోచన ఉందా తనకి... అని పరిపరి విధాల కుమిలిపోతోంది శారద.

పెళ్ళిరోజు గుర్తుకి వచ్చింది.

★ ★ ★

శారద గులాబి రంగు చీర, ఎఱ్ఱని రవిక, చేతినిండా గాజులు, పాదాలకు పసుపు పారాణి, నుదుట కుంకుమ, బుగ్గని చుక్క. తలలో మల్లెలు ధరించి దేవకన్యలా ఉంది. గదిలో అగరొత్తులు మల్లెల సువాసనలు ఎంతయినా జరిగిపోయిన రోజులు గుర్తుకి వచ్చి కళ్లంట నీళ్లు కారాయి. వెంటనే కళ్లు రెండూ తుడుచుకుంది. పచ్చని ఆమె ముఖాన చంద్రబింబంలా మెరిసే బొట్టు చలువ వెన్నెల కురిసినట్లుంది.

ఒంటెడు నగలతో పూచిన తంగేడులా ఉంది.

పట్టు చీర గరగరలో శృంగారానికి పిలుపు...

తల్లో విరిసే మల్లెలు హృదయాన్ని పరవాలన్న ఆరాటం— శారద తెలుగింటి ఆడపడుచు.

నిండు ముత్తయిదువలా ఎంతో హుందాగా ఉంది.

శేఖర్... మెల్లగా తలుపు తోసుకొని వచ్చి శారదను చూశాడు.

"ఏమిటి? ఈ శారద! నా శారద కాదే! అతని మనసంతా ఎక్కడికో క్రిందికి దిగజారి పాతాళానికి పడిపోతున్నట్లనిపించింది.

తాను రోజు చూసే శారద... ఈ శారద!

తాను వనిత వివాదాలతో మునిగి ఉన్నప్పుడు ఎటూ చెప్పకుండా నిండుగా, గంభీరంగా తనవైపు చూస్తుండే శారదేనా? ఈ శారద! స్వచ్ఛంగా మల్లెపూవులా తెల్లని చీరకట్టుకొని చిరునవ్వులతో అనుక్షణం తనను ఆకర్షించిన శారదేనా! ఈ శారద.

ఈ శారద నాకు వద్దు!

తరతరాలుగా స్త్రీ సాంప్రదాయ చిహ్నంగా ఈ గాజులు... పసుపు... కుంకుమ... పూలు ఛీ!

ఇవేవి నా శారదకు వద్దు. నా భావాలకు ఇవేమీ నచ్చవు.

నా శారద నాలాగే వ్యక్తిలాగా బ్రతకాలి.

బాహ్య సౌందర్యానికి ఈ అలంకారాలు నాకు నచ్చవు. నాకు బానిసలాగా కాదు... అని ఆవేశంతో ఊగిపోయాడు.

అతను రెండడుగుల్లో శారద దగ్గరకు వచ్చేశాడు. ఒక్క ఉదుటున తల్లో మల్లెలు లాగేశాడు.

భయంతో ఆమె అయోమయంగా అయిపోయింది. శారద నొసటన కుంకుమ చెరిపేశాడు.

శారద నెత్తిన పిడుగు పడ్డట్లయింది.

కృంగిపోయింది... అంతా అంధకారం... శూన్యం... ఆ క్షణంలో ఆమెకు నాల్గు సంవత్సరాల నాడు జరిగిన సంఘటనలు గుర్తుకి వచ్చాయి. ఏ పసుపు కుంకుం కోసం తాను ఆరాటపడిందో వాటిని తిరిగి శేఖర్ తనకు దూరం చేసేసాడు. శేఖర్ విప్లవ భావాలు తనకు తెలుసు. అతని వాదాలు ఎన్నో సార్లు వింటూండేది.

కాని ఒక్కసారిగా ఈ సమయంలో ఇలా ప్రవర్తిస్తాడనుకోలేదు.

శారద మనసులో ప్రళయాన్ని శేఖర్ గుర్తించలేదు.

"రా! శారదా! రా!" అని ఆమెను కౌగిలించుకున్నాడు... శారదలో చలనం లేదు.

ఇంకా దగ్గరకు తీసుకున్నాడు.

ఆమె ఎలాంటి స్పందన లేని శిలలా మారిపోయింది. ఆ పెళ్లి రాత్రి ఇద్దరికీ విషాదాన్ని మిగిల్చింది.

★ ★ ★

శారదకు సరిగ్గా నాలుగు సంవత్సరాల నాడు ఓ ఉదయాన్న శంకర్‌తో వైభవంగా వివాహం జరిగింది. శంకర్‌తో మాట్లాడ్డానికి కూడ అవకాశం రాలేదు. సాయంత్రం స్నేహితులతో విహారానికి వెళ్లిన శంకర్ కారు ఏక్సిడెంట్‌లో మరణించాడు.

అంతా దుఃఖమయము. వైధవ్యాన్ని భరించలేక పోయింది శారద. కాళ్లకు పారాణి ఆరనే లేదు

◆◆◆

**భయంతో ఆమె అయోమయంగా అయిపోయింది. శారద నొసటన కుంకుమ చెరిపేశాడు.**

◆◆◆

## కథ

శారదకు వైధవ్యం

★ ★ ★

పెళ్లి కోసం ఆగిపోయిన చదువు కొనసాగించింది. ఆమె పడ్డ శ్రమకు డిగ్రీ తెచ్చుకోవడమే కాకుండా అమూల్యమయిన పెన్నిధిలాంటి వనిత స్నేహం లభించింది.

వనిత చూడ్డానికి సామాన్యంగా ఉన్నా గౌరవాన్ని కలిగించి పరిచయం పెంచుకోవాలన్న భావాన్ని కల్గిస్తుంది.

ఆవిడకు అందరూ స్నేహితులే. ఆడ మగ తేడాని గుర్తించని విశాల హృదయం. శారదంటే విపరీతమయిన అభిమానం. విధి వక్రించడం వలన జీవితం దుర్భరమయిన ఆ అభాగ్యురాలికి ఎప్పుడూ స్వాంతన కూర్చాలనే వనిత తపన, ఎప్పుడూ విచారంతో ఉన్న శారద సంతోషంగా ఉండాలంటే ఏంచెయ్యాలా అని ఆరాటపడుతూండేది వనిత.

ఇద్దరికి కావలసిన స్నేహితుడు శేఖర్.

శేఖర్ వనిత ఒకే స్కూల్లో టీచర్లుగా పనిచేస్తూంటారు. అతను విప్లవ భావాలు కలవ్యక్తి. తాను నమ్మిన సిద్ధాంతాలను ఆచరించడం కోసం ఎవ్వరినీ లెక్క చెయ్యని ధైర్యశాలి. స్త్రీ పురుషులకు మధ్య భేధాలేమిటి? మగవాళ్లకు లేని అలంకారాలు, ఆభరణాలు ఆడవాళ్లకెందుకు. మగవాడు నగలు నాణేలు అన్న మిషతో ఆడవాళ్లను లొంగదీసుకుంటాడని వితండంగా వాదిస్తుండేవాడు. వనిత అతనితో వాదనకు దిగుతుండేది. శారద తటస్థంగా ఇద్దరి వాదాలు వింటూ తన ఆలోచనలో తాను సతమతమవుతూండేది.

◆◆◆

# మగవాళ్ళకు లేని అలంకారాలు, ఆభరణాలు ఆడవాళ్ళకెందుకు…….

◆◆◆


★ ★ ★

ఓ రోజు ఉన్నట్లుండి వనిత శారదతో పెళ్లి ప్రసక్తి తెచ్చింది. శారద ఆశ్చర్యం భూమ్యాకాశాలు పట్టలేదు.

"ఓ సారి భర్తపోయిన దానికి మళ్లీ పెళ్లా? నీకేమయినా పిచ్చా ఏమే?" అన్నది శారద.

"పిచ్చేమిటి? భర్తతో నువ్వు ఏమైనా సుఖాలనుభవించావా? కాస్సేపయినా నోరు విప్పి మాట్లాడేవా? అసలు విధి చేసిన పనికి నీ జీవితాన్ని బలిపెట్టుకోవడం ఎందుకు? నువ్వు ముందు... ఊ... అను... తర్వాత జరగవలసిన వన్నీ వాటంతట అవే జరుగుతుంటాయి" అని గట్టిగా చెప్పింది వనిత.

రోజులు గడిచాయి. రోజులు నెలలయినాయి. శారద మనసు మెత్తబడింది. పరిస్థితులు అనుకూలించడం చేత రిజిస్ట్రార్ ఆఫీసులో సంతకాలు చేసి శారద శేఖర్‌లు భార్యభర్తలయ్యారు.



కథ

## కాంపౌండర్ అయిన రాఖీ



ఒకనాటి నటీమణి 'రాఖీ' కాంపౌండరు పనిచేసింది. సినిమాలలో కాంపౌండరుగా నటించటం కాదు. నిజంగానే పని చేసింది. బాంబే సీ కోస్ట్, అప్నాబజారులో ఆమె రోటరీ క్లబ్ వారు నిర్వహించిన మెడికల్ చెకప్ క్యాంప్‌లో ఆమె ఆరుగంటలపాటు కాంపౌండరుగా పనిచేసి ప్రజాసేవలో పాలుపంచుకొంది. సినిమాలలో ఆమెకు తగిన పబ్లిసిటీ దొరకటం లేదు. అందువల్ల షబనాఆజ్మీలా సోషల్ వర్క్ ద్వారా పబ్లిసిటీ సంపాదించుకోవాలనుకొంటోందా?

ఆ కొత్త జీవితం ఆనందంగా పంచుకోడానికి గదిలో అడుగుపెట్టిన శారద కాటుక కళ్ల నుండి నీటి బొట్లు జలజలా రాలాయి. ఉలిక్కిపడి,'ఛ! ఈ రోజు నాకు కళ్ల నీళ్లు రాకూడదు. ఆనందమయిన జీవితాన్ని కల్పించిన శేఖర్ దేవుడు. వనితకు నేనెంతో ఋణపడివున్నాను? అని కృతజ్ఞతా భావంతో నిండిపోయింది శారద మనసు.

★ ★ ★

శేఖర్ సిద్ధాంతాలు మార్చుకొనే మనిషి కాదు. శారద మెల్లిగా తనదారికి వస్తుందని అనుకున్నాడు. శారదలో మార్పులేదు. అందుకు తనకు తోచిన రీతిలో ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాడు. కాలం దంపతుల మధ్య ఎడమొహం పెడమొహంగా గడిచిపోతూంది.

ఒక రోజు వనిత శేఖర్‌తో అన్నది. "శేఖర్! మీ పెళ్లికాక ముందు ముగ్గురం స్నేహితులుగా కలుసుకొనేవాళ్ళం. ఇప్పుడు శారద ఏంటి మరీ గూటిలో పక్షిలాగ మారిపోయింది? ఆవిడకు ఘోషా అమలు చేస్తున్నావా?'' అంటూ ఎకసక్కమాడింది.

"ఏం చెయ్యను? నాతో ఎక్కడకు రమ్మన్నా రాదు. ఎవ్వరికీ ముఖం చూపించడం ఇష్టం లేదన్నట్లు ప్రవర్తిస్తుంది'' సంజాయిషీ ఇచ్చుకున్నాడు శేఖర్.

అతని స్వరంలో నిష్టూరం ధ్వనించింది.

వనితకు ఒక్కసారిగా మనసు ఎలాగో అయిపోయింది. ఏమిటి? వీళ్లిద్దరి మధ్య పొరపొచ్చాలు వచ్చాయా? శారద జీవితం ఆనందంలో అడుగుపెట్టనే లేదా అనుకుంది.

"ఏమిటి? శేఖర్? మీ ఇద్దరి మధ్య అభిప్రాయబేధాలు వచ్చాయా? సఖ్యత లేదా? ఆవిడ ఒక విధవరాలని మలకనగా చూస్తున్నావా?'' అంటూ స్వరాన్ని పెంచింది వనిత.

"ఛ! నన్ను నీవు ఇంతేనా అర్థం చేసుకున్నది! శారదను నిజంగానే ప్రేమిస్తున్నా వనితా! నా దురదృష్టము! అనుకోకుండా మా జీవితాలు మా వశం తప్పి ప్రవర్తిస్తున్నాయి? అన్నాడు.

వనిత బాధతో నొక్కి నొక్కి అడిగిన తరువాత మొదటి రాత్రి జరిగిన విషయాలు చెప్పాడు.

తానేదో ఉద్ధరిద్దామని శారదను పెళ్లిచేసుకున్నా శారద స్థితి అయోమయంలో ఉన్నట్లు తెలుస్తూనే ఉన్నది.

వనితా! నేను శారద తలలో పూలు, చేతి గాజులు, నుదుట కుంకుమ తీసేసాను. నా శారదను చూడాలన్న తపనతో ఆ రోజు నుండే ఆమెలో స్పందన లేదు. ఆమె నిస్పృహ నిరాకరణకు అర్థం లేదు?? అని నిట్టూర్చాడు శేఖర్.

వనిత ఆశ్చర్యపడింది.

కోపంతో "శేఖర్! నీ సిద్ధాంతాలు నీవి. కాని నీవు ఆమె సంగతి ఆలోచించావా? ప్రతి స్త్రీ కోరుకొనేవి పసుపు కుంకాలు, పూలు, గాజులు, అందులోను శారదకు నాలుగు సంవత్సరాల క్రితం భర్త పోయిన సంఘటనలన్నీ నీ చర్యతో గుర్తుచేశావు. ఇక ఆమెలో చలనం ఎలా? ఎలా? వస్తుంది? నిన్ను పెళ్లి చేసుకోడానికి నేనెంతో కష్టపడి ఆమెలో మార్పు తెచ్చానో తెలుసా నీకు?'' అంటూ కళ్ల నీళ్లు పెట్టుకుంది.

"ఆమె దేనికోసమయితే పెళ్ళి ఒప్పుకుందో అవన్నీ నాశనం చేశావు నీ చేతులతోనే! అందుకే! ఆమె అలా అయింది? అంటూ నిష్టూరమాడింది.

శేఖర్ మనసు మారడానికి మొరాయించింది. నిలువున లేచి వెళ్ళిపోయాడు. వనిత మౌనంగా ఉండిపోయింది.

★ ★ ★

మరో రోజు......

వనిత శారదను చూడ్డానికి వెళ్లింది.

"శారదా! ఎక్కడ కనబడడం మానేశావు? భర్త సాన్నిధ్యంలో సర్వం మరచినట్లున్నావు!'' అంది వనిత.

వనితా! నిన్ను ఎలా మరచిపోగలను? ఇద్దరం కలిసి వద్దామంటే పని ఉందని ఇంటికి ఆలస్యంగా వస్తున్నారు శేఖర్ అంది శారద నిర్వేదనంతో.

శారద తెల్లచీర కట్టుకొని ముఖాన కనబడి కనబడనట్లు బొట్టు చేతులకు రెండు మట్టి గాజులు వేసుకుంది.

"కొత్తగా పెళ్లి అయిన నీలో ఆనందం కనబడదేం శారదా?'' వనిత మాటలకు శారద తన దుఃఖాన్ని ఆపుకోలేక బావురుమంటూ వనిత ఒడిలో వాలి వెక్కి వెక్కి ఏడ్చింది. వనిత సముదాయించింది.

"లక్ష్మీదేవిలా అలంకరించుకోవాలని, ప్రేమగా చూసే భర్త కావాలని ఏ స్త్రీ కోరుకోదు! కాని పెళ్లి రోజు రాత్రే మూర్ఖంగా నా అలంకరణలన్నీ శేఖర్ తన సిద్ధాంతాలతో తీసేసారు. నా బాధ ఏం చెప్పను? వనితా!'' అంటూ కుమిలిపోయింది శారద.

"ఊరుకో శారదా! శేఖర్‌లో మార్పు వస్తుంది? అంటూ ఓదార్చింది వనిత.

★ ★ ★

శేఖర్ శారదకు దూరంగా ఉండాలన్న భయంతో ఇంటికి తొందరగా ఇంటికి రాలేకపోతు

◆◆◆

**వేడి చల్లారాక వనిత శేఖర్ చేతుల్ని విదిలించుకొంది.**

◆◆◆

◆◆◆

**ఆవిడకు అందరూ స్నేహితులే. ఆడ మగ తేడాని గుర్తించని విశాల హృదయం.**

◆◆◆

న్నాడు. కష్ట సుఖాలు వనితతో స్నేహభావంతో అన్నీ చెప్పుకుంటున్నాడు. శారదను మంచి చేసుకోవాలన్న ప్రయత్నాలన్నీ విఫలమవుతున్నాయి. మానసికంగా అలసిపోయాడు.

★ ★ ★

సాయంకాలం తీరిక చేసుకొని వనిత ఇంటికి వెళ్ళి ఆమెతో కష్టసుఖాలు మాట్లాడుతుంటాడు.

అతని ముఖాన బాధ వ్యక్తమవుతుంటుంది.

వనిత కూడా శారద శేఖర్‌లను కలవాలని ప్రయత్నించేస్తుంటుంది.

ఓ రోజు వనిత పేరంటానికి వెళ్లి అప్పుడే వచ్చింది ఇంటికి. గరగరలాడే పట్టుచీర, తగుమాత్రం నగలు పెద్ద కుంకుమ బొట్టు ముచ్చటగా ఉంది.

అప్పుడే వచ్చాడు శేఖర్!

శేఖర్ మనసు అల్లకల్లోలంగా ఉంది. "విప్లవ భావాలు కలిగి ఏ సంసార జంఝాటము లేకుండా స్వేచ్ఛగా ఎగిరే పక్షిలాటి వాణ్ణి వివాహమాడి దానికి కట్టుబడిపోయాను" అని వాపోయాడు.

శేఖర్ దృష్టితో చూస్తే అతను. శారద పరంగా ఆమె ఇద్దరు సమర్థించగలవారే! ఎక్కడుంది లోపం? ఎట్లా చక్కదిద్దడం? వనిత హృదయం అతనిని చూసి ఒక విధమయిన ఆవేదనతో నిండిపోయింది. శేఖర్ ఆమెనే అలా చూస్తూ ఉన్నట్లే ఉండి ఆమెను కౌగిలించుకుని అతని శిరసు ఆమె వక్షస్థలం మీద పెట్టుకొన్నాడు. ఒక విధమయిన అనుభూతితో ఉండిపోయారిద్దరు.

సృష్టిరహస్యం! వేడికి వెన్నకరక్కుండా ఉండదు. కరిగి నిప్పులో కలిసిపోకుండాను ఉండదు. అదే జరిగింది... వనితా శేఖర్‌ల మధ్య... ఇద్దరు ఒకటయ్యారు.

వేడి చల్లారాక వనిత శేఖర్ చేతుల్ని విదిలించుకుంది. అంతా నిశ్శబ్దం... మౌనం......

కొంత సమయం గడిచింది.

ఇద్దరు తెలుసుకున్నారు తాము చేసినది తప్పని...

వనిత ధైర్యంగా అడిగింది "ఒక్క మాటడుగుతాను శేఖర్ నిజం చెప్తావా?"

అప్పటికే అపరాధ భావంతో కుమిలిపోతున్న శేఖర్ దీనస్థితిలో "అడుగు వనితా" అన్నాడు. ఆమె ముఖంలోకి చూడలేక పోయాడు.

మళ్ళా కొంతసేపు మౌనం.

"చూడు! శేఖర్! నీ మనసులో నా మీద ఉన్న గౌరవం ప్రేమ అన్నీ నాకు తెలుసు. ఇప్పుడు జరిగిన సంఘటన ఆ భావాల్నేమి తగ్గించవు! అయినా అంతరంగా నన్ను అల్లుకుపోయిన నీకు నా అలంకారాలు అడ్డు వచ్చాయా? అంది వనిత ఆ మాటల్లో తీవ్రత కొరడాతో ఝుళిపించినట్లనిపించింది.

"నన్ను క్షమించు వనితా! ఆ క్షణంలో నా మనసు వశం తప్పి నన్ను మైమరపించింది. బాహ్య ప్రపంచం నాకు గుర్తురాలేదు. ఆ ఆవేశంలో నేనెంత తప్పు చేశానో తెలుసుకున్నాను. నీ అలంకారాలను గమనించలేదు. నన్ను నమ్ము నీ స్వాంతన మొకటే నేను కోరుకున్నది. అదే నాలోని దేహ ప్రవృత్తిని ప్రేరేపించింది. నన్ను ఎప్పటికైన మన్నించగలవా? వనితా!" అన్నాడు. అతనిలో దైన్యం గోచరించింది.

వనిత నవ్వింది. స్వచ్ఛంగా భక్తుణ్ణి కరుణించే దేవిలా నవ్వింది. "చూడు! శేఖర్! ఇంతకుముందు జరిగినది మరచిపో. శారద విషయంలో ఆమెను ప్రేమగా చూసుకో. భార్య భర్తల మధ్య మనసుల కలయిక ముఖ్యం. మనసుల్ని తొలి ప ష్యంగం ముఖ్యం. బాహ్యాలంకరణలు కావు శేఖర్... దయచేసి ఈ విషయాలు గుర్తుంచుకో... మీరిద్దరు అనురాగంతో ఆదర్శ దంపతులుగా ఉం[illegible]" అంది వనిత.

★ ★ ★

అప్పటి నుండి శారద శేఖరులు అన్యోన్యంగా ఉన్నారు వాళ్ళ హృదయాలు ఒక్కటే. ఎన్ని వివాదాలు పొడసూపినా అవి మనసుల్ని స్పృశించేవి కావు.

వనిత కొద్దికాలానికే ఆ ఊరి నుండి ఉద్యోగ రీత్యా దూర దేశానికి వెళ్లిపోయింది.

శేఖర్ తన కూతురికి నామకరణం చేశాడు 'వనిత' అని.


## అద్భుతమైన సిద్ధ ఉంగరం

ఈ ఉంగరాన్ని ధరించినా, మీ దగ్గరుంచుకొన్నా, మీరు ఎవరిని పిలిచినా, వారు మీ పాదాల చెంతకు చేరుతారు. వ్యాపార లాభం, కోర్టు లావాదేవీల విజయం, పుత్రలాభం, పరీక్షలలో ఉత్తీర్ణత, ఉద్యోగప్రాప్తి, కోరుకున్నవారితో వివాహం, రోగవిముక్తి, ఋణ విముక్తి, మీ జీవితం ఆనందకరంగా సాగుతుంది. ఆ తాంత్రిక ఉంగరం ఖరీదు 31 రూ.లు. మీ పేరుమీద సిద్ధి చేయబడిన ప్రత్యేకమైన శక్తిగల వెండి ఉంగరం ఖరీదు 91 రూ.లు. తపాలా ఖర్చులు అదనం.

VAISHANO DEVI ASHRAM (P.M.)
P.O. LAL BIGHA (GAYA)